RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 141 పేజీలు - 08 శనివారం 18 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు
# మద్దతు ఇవ్వండి

● మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం ● మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ● ఎంపిలకు ప్రధాని మోడీ పిలుపు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. మిగతా2లో...

## 2023లోనే ఆమోదించిన బిల్లును
# అమలు చేయండి

లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి

ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు

ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం

బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య

చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు

రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట మిగతా2లో...

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా...

ఉత్తరాది, దక్షిణది పేరుతో విషం చిమ్ముతున్నారు

కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి




## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

- విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి
- సిఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 17:** ట్రాన్స్కో సీఎం డి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సాను కూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు. మిగతా2లో...

## ప్రపంచానికి ఇరాన్
# శుభవార్త

● హోర్మూజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

● ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు



**తొలి అక్షరం/టెహ్రాన్,ఏప్రిల్ 17:** ప్రపంచా నికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటిం చింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. మిగతా2లో...

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం




## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం

లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం

మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ




## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

● కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం ● మరోమారు మండిపడ్డ హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 17 :** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించు కున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో 54 మంది అమాయక కార్మికు లు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుం బాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మిగతా2లో...




## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం

అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు

రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు

ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి

ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

## 30లక్షలకు పైగా ధాన్యం
# సేకరణ చేపట్టండి

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరిం చారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మిగతా2లో...

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే పక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే పక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు.ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు.

యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు. ఆనాడు మృతదేహాల సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులతో సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**తొలి అక్షరం/చెన్నై,ఏప్రిల్ 17:** తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పారై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 17:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ పక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలు పార్లమెంట్ ముందు ఎంపిల నిరసన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని బైఠాయిచారు. తెలంగాణ ఏర్పాటును భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ భాజపా ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు నినాదాలు చేశారు. ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, వేం నరేందర రెడ్డి, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఫ్యామిలీపై అనుచిత వ్యాఖ్యలు

**- కమెడియన్ అనుదీప్‌పై జనసేన ఫిర్యాదు**

**- జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి సైదులు),ఏప్రిల్17:** స్టాండప్ కామెడీ పేరుతో ప్రముఖుల వ్యక్తిగత జీవితాలను కించపరుస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న కటికాల అనుదీప్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. **వ్యక్తిత్వ హననం ఒక ఫ్యాషన్‌గా మారింది: ఆళ్ళ హరి** ఎస్పీకి ఫిర్యాదు అందజేసిన అనంతరం ఆళ్ళ హరి మీడియాతో మాట్లాడారు. రాజకీయ నాయకులు, సినీ నటుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూస్తూ వారిని అవమానించడం కొంతమందికి ఫ్యాషన్‌గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నటులు రామ్ చరణ్, నిహారికల గురించి అనుదీప్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని మండిపడ్డారు. **కామెడీ అంటే నవ్వించడం...ఏడిపించడం కాదు:** స్టాండప్ కామెడీ అంటే సమాజాన్ని నవ్వించాలని, కానీ కొందరి జీవితాలను రోడ్డుపైకి లాగి పైశాచిక ఆనందం పొందడం నేరమని హరి పేర్కొన్నారు. **మహిళల గౌరవానికి భంగం:** మహిళల వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం సామాజిక నేరమని, దీనిని చట్టం తీవ్రంగా పరిగణించాలని కోరారు. **హద్దు దాటితే సహించం:** మెగాభిమానులు, జనసైనికుల సహనానికి ఒక హద్దు ఉంటుందని, పదే పదే హద్దు మీరితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. **ఎస్పీ హామీ:** ఫిర్యాదును స్వీకరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పందిస్తూ..అనుదీప్ చేసిన వ్యాఖ్యలను సాంకేతికంగా పరిశీలిస్తామని,చట్టపరిధిలో బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా,నాయకులు కోలా అంజి,వడ్డె సుబ్బారావు,నండూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 18వ తేదీన 'చలో హైదరాబాద్'..

**• ఉద్యమకారులందరూ తరలిరావాలి:**

**మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం పిలుపు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 17:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లోని తార్నాకలో గల మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో భారీ "ఉద్యమకారుల సదస్సు" నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు వాసు రెడ్డి నరసింహారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ బౌర్శెట్టి అల్లా బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరూ ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వేదిక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్, తార్నాక, హైదరాబాద్. సమయం ఉదయం 10:00 గంటలకు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి ఉద్యమకారులు మరియు ఉద్యమ కళాకారులు స్వచ్ఛందంగా పాల్గొనాలి. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కొండ వెంకన్న, మండల కార్యదర్శి డాక్టర్ ఆనపురం వెంకన్న గౌడ్, మండల నాయకులు వెరుపుల వెంకన్న, టి. విద్యాసాగర్ తదితరులు పాల్గొని, సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ ఆర్టిజన్ల చర్చలు సఫలం

**• 10వ రోజుకు చేరిన సమ్మె..దిగివచ్చిన ప్రభుత్వం • మంత్రి భట్టి విక్రమార్క సానుకూల హామీ • రెండు రోజుల్లో ఉత్తర్వులు..హర్షం వ్యక్తం చేసిన జేఏసీ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్17:** తమ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చేపట్టిన పోరాటం ఫలించింది. గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె ఉధృతికి ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించింది. శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క జేఏసీ నాయకులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని వాటిని పరిష్కరిస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. సమ్మెలో భాగంగా మంత్రి భట్టి విక్రమార్క కార్మిక నేతలను చర్చలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తోందని తెలిపారు. అన్ని విభాగాల సీఎండీలతో సంప్రదింపులు జరిపి, డిమాండ్లకు సంబంధించిన ఉత్తర్వుల కాపీని రెండు రోజుల్లో పంపిస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి ప్రకటనతో పది రోజులుగా సాగుతున్న సమ్మె ఉత్కంఠకు తెరపడినట్లయింది. **పెరిగిన మద్దతు.. సంఘీభావం:** మరోవైపు తొర్రూరు డివిజన్ పరిధిలో కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని టిఆర్వికెఎస్ యూనియన్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆర్టిజన్ల పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మోడెం వెంకన్న స్పష్టం చేశారు. మంత్రి సానుకూల నిర్ణయం తీసుకోవడంపై డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, జిల్లా కో-కన్వీనర్ మచ్చ సతీష్ స్పందిస్తూ..ఆర్టిజన్,అనుమ్యాన్, స్పాట్ బిల్లర్స్, పీస్ రేట్ వర్కర్ల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ బంధారపు శ్రీను, కో-చైర్మన్ నాగరాజు, కో-కన్వీనర్లు రమేష్, ఖాజాబీ, నాయకులు సునీల్ కుమార్, ఉపేందర్, చంద్రప్రకాష్, జ్యోతి, సంధ్య, స్వప్న, సుభాష్, హరిప్రసాద్, శంకర్, బిక్కు, బిచ్చనాయక్, అశోక్, సందీప్, రవికాంత్, ప్రశాంత్, నారాయణ, రవి, నవీన్, సురేష్, పాషా, రామకృష్ణ, రజనీకాంత్, రవీందర్ తదితర ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తొర్రూర్ ఆర్యభట్ట పాఠశాలకు 'సీబీఎస్ఈ' గుర్తింపు

**• తొర్రూర్ ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 17:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న ఆర్యభట్ట పాఠశాల మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మహబూబాబాద్ రోడ్డులో ఉన్న ఈ పాఠశాలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సీబీఎస్ఈ నుండి అధికారిక గుర్తింపు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి వెల్లడించారు. గత రెండు రోజుల క్రితమే కేంద్ర విద్యాబోర్డు నుండి 3630662 అఫిలియేషన్ నంబర్‌తో కూడిన ఉత్తర్వులను పాఠశాల అందుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి 9వ తరగతి వరకు సీబీఎస్ఈ పాఠ్యాంశాలను ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తారు. వచ్చే ఏడాది నాటికి పదవ తరగతి వరకు దీనిని విస్తరిస్తున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. విద్యార్థుల మేధో వికాసానికి అవసరమైన ల్యాబ్‌లు, విశాలమైన క్రీడా మైదానాలు, డిజిటల్ తరగతి గదులు మరియు అర్హత కలిగిన బోధనా సిబ్బందిని పాఠశాల కలిగి ఉందని మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ. తొర్రూరు ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతోనే ఎంతో శ్రమించి ఈ అనుమతులు సాధించామన్నారు. సీబీఎస్ఈ బోధన వల్ల విద్యార్థులకు పోటీ పరీక్షల్లో రాణించే సామర్థ్యం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నేలకుర్తి రోజా, వైస్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# తెలంగాణను అవమానిస్తే సహించం

**• ఎంపీ తేజస్వి సూర్య తక్షణమే క్షమాపణ చెప్పాలి • లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవు • బీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య హెచ్చరిక**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్17:** వందలాది మంది అమరవీరుల బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి ప్రజలను అవమానిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బిఆర్టియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య స్పష్టం చేశారు. తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేముల మారయ్య మాట్లాడుతూ... బీజేపీ తీరుపై నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం బీజేపీ నేతలకు పరిపాటిగా మారిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు తలుచుకుంటే బీజేపీని ఇక్కడ బొంద పెట్టడం ఖాయం అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. **సభ్యత్వాన్ని రద్దు చేయాలి:** రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచిన తేజస్వి సూర్యపై బీజేపీ అధిష్టానం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన పార్టీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని మారయ్య డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక రాష్ట్రంపై ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. తేజస్వి సూర్య తన వైఖరిని మార్చుకోకపోతే మరియు క్షమాపణలు చెప్పకపోతే, రాష్ట్రవ్యాప్తంగా కార్మిక లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వేముల మారయ్య హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు.



# మూసినా సారయ్యని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ నాయకులు మూసినా సారయ్య కి ఇటీవల ప్రమాదవషత్తు యాక్సిడెంట్ లో కాలుకి ఫాక్చర్ కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, మూసినా శ్రీనివాస్, పోరండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న వేల్పుల మహేష్‌కు ఘన సత్కారం

**- నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికుల సన్మానం**

**- మహేష్ సేవలు మరువలేనివి: చిదురాల యాకస్వామి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్17:** తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డును అందుకున్న 'అందరి న్యూస్' చైర్మన్ వేల్పుల మహేష్‌కు శుక్రవారం నాచారం సర్కిల్‌లో ఘన స్వాగతం లభించింది. నాచారం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మున్సిపల్ కార్మికులు,చిదురాల యాకస్వామి ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. చిదురాల యాకస్వామి మాట్లాడుతూ.. వేల్పుల మహేష్ ఎల్లప్పుడూ అట్టడుగు వర్గాల, ముఖ్యంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని కొనియా డారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా ముందుండి పోరాడే వ్యక్తిత్వం ఆయనదని, అలాంటి వ్యక్తికి ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. **మరిన్ని సేవలు అందాలి:** మహేష్‌కు దక్కిన ఈ గౌరవం తమ కార్మిక లోకానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని, సామా జిక సేవలో మరిన్ని మైలురాళ్లను అధిగమిం చాలని ఆకాంక్షిం చారు. పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కన్నీటి వేళ.. కొండంత అండ: మాజీ కానిస్టేబుల్ రమేష్ నాయక్ మానవత్వం

**చావ్లి మరణంతో దుర్గ భవాని తండాలో విషాదం.. బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ**

**సేవా గుణంలోనూ 'మార్క్' చూపిన జీమార్ట్ అధినేత.. కష్టకాలంలో అండగా నిలవడమే బాధ్యతని వెల్లడి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 17:** మనుషుల మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో, తోటివారి కష్టాన్ని చూసి చలించిపోయే గుణం కొందరిలోనే ఉంటుంది. నెల్లికుదురు మండలం దుర్గ భవాని తండాలో గుగులోతు చావ్లి మరణం తీరని శోకాన్ని మిగిల్చగా, ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మాజీ కానిస్టేబుల్, ఇనుగుర్తి జీమార్ట్ సూపర్ మార్కెట్ యజమాని గుగులోతు రమేష్**మానవత్వమే మతం.. సాయమే మార్గం:** చావ్లి మరణవార్త తెలిసిన వెంటనే రమేష్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న వారికి ధైర్యం చెప్పడమే కాకుండా, వారి ఆకలి తీర్చేందుకు తక్షణ సాయంగా లి50 కేజీల బియ్యాన్నిలి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన సామాజిక బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా నిరూపించారు.**ఆదర్శప్రాయం ఆయన సేవ:** పదవిలో ఉన్నప్పుడు ప్రజల రక్షణ కోసం పనిచేసిన రమేష్ నాయక్, ఇప్పుడు వ్యాపార రంగంలో ఉండి కూడా సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. రమేష్ నాయక్ చేసిన ఈ సాయాన్ని చూసి గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు దేవేందర్, బానోతు నరేష్, గుగులోతు సుమన్, జటోత్ సంతోష్ తదితరులు పాల్గొని రమేష్ నాయక్ సేవలను కొనియాడారు. కష్టాల్లో ఉన్నవారికి చేయూత నందించడం అందరికీ స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

# ఆగిపోయే గుండెకు.. సివిఆర్ చేసి అండగా నిలుద్దాం!

**కళ్లముందే మృత్యువును తరిమికొట్టిన ఖాకీలు..**

**సీపీఆర్‌పై అద్భుత ప్రదర్శన!**

**ఆపదలో అంబులెన్స్‌కు సమాచారం..**

**మియాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం అవగ్రహణ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 17:** మనిషి ప్రాణం.. నిమిషం ముళ్ల మీద ఊగిసలాడే ఊపిరి! అకస్మాత్తుగా గుండె ఆగిపోయి కుప్పకూలిన వ్యక్తికి మళ్లీ ప్రాణం ఎలా పోయాలి? మృత్యువుతో పోరాడుతున్న బాధితుడిని పునర్జన్మ వైపు ఎలా నడిపించాలి? అనే అంశాలపై నిజాంపేట్ వేదికగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన అవగాహన సదస్సు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు, ప్రాణాన్ని నిలబెట్టడం కూడా మా బాధ్యతే అని చాటిచెబుతూ పోలీసులు చేసిన ప్రత్యక్ష ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.**కళ్లకు కట్టినట్లు ప్రాణరక్షణ పాఠం:** రోడ్డు మీదో, ఇంట్లోనో ఎవరైనా అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్‌కు గురై పడిపోతే.. భయం వీడి బాధ్యతగా ఎలా స్పందించాలో పోలీసులు కళ్లకు కట్టినట్లు వివరించారు. బాధితుడు పడిపోయిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఒకవైపు అత్యవసర అంబులెన్స్ సేవలకు సమాచారం అందిస్తూనే.. మరోవైపు వైద్యులు వచ్చే వరకు వేచి చూడకుండా లిసీపీఆర్లి ప్రక్రియను ఎలా ప్రారంభించాలో చేసి చూపించారు. గుండెపై చేతులు ఉంచి ఏ స్థాయిలో ఒత్తిడి ఇవ్వాలి, శ్వాసను ఎలా పునరుద్ధరించాలి అనే మెళకువలను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించారు.**అప్రమత్తతే ఆయుధం:** ఆపదలో ఉన్న వ్యక్తికి సాయం చేసే క్రమంలో ప్రతి క్షణం విలువైందని, అంబులెన్స్ వచ్చేలోపు మనం చేసే ఈ ప్రాథమిక చికిత్సే ఆ వ్యక్తికి శ్రీరామరక్ష అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీసుల ప్రదర్శనను ఆసక్తిగా గమనించారు. ఆపదలో ఉన్న వ్యక్తికి ధైర్యం చెబుతూ, శాస్త్రీయంగా ప్రాణాలను కాపాడే ఈ విద్యను నేర్చుకోవడం వల్ల తామంతా ఇప్పుడు 'ప్రాణదాతలు'గా మారతామన్న ధీమాను ప్రజలు వ్యక్తం చేశారు.

# డీలిమిటేషన్లో తెలంగాణకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదు

**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి డిలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.జనగణనతో పాటు కుల గణనను కూడా చేపట్టాలి. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. భారత్– పాకిస్తాన్ కంటే దారుణంగా ఏపీ– తెలంగాణ విభజన జరిగిందన్న బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉపకోట రిజర్వేషన్ కల్పించాలి .నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మేరు, నెక్కొండలోని విశ్రాంతి భవనంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడియా తిరుమల్ చౌహాన్,అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం తలపెట్టాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని, ఇలాంటి పద్ధతులను మానుకోవాలని, తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, తెలంగాణలో జనాభా ప్రాతిపదికన సక్రమంగా సీట్లు పెరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ,2027 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణన తో పాటు, కుల గణనను కూడా చేపట్టాలని, బిజెపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు.కార్యదర్శి బక్కి అశోక్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి చెందిన ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విభజన మీద చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, భారత్– పాకిస్తాన్ కంటే దారుణంగా ఏపీ – తెలంగాణ విభజన జరిగిందనడం దారుణమని అన్నారు.ఈ సందర్భంగా నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లును మేము స్వాగతిస్తున్నామని ,కానీ ఈ మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ ఎస్టీలకు మరియు బీసీలకు ఉపకోట అమలు చేస్తూ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో దామాషా ప్రకారం 50 శాతం వరకు ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, చట్టసభల్లో బీసీలకు అవకాశాలు కల్పించాలని, ఇందుకుగాను పార్లమెంటులో బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, మండల కాంగ్రెస్ కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు చల్లా రగోతంరెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొమ్మెర బోయిన రమేష్ యాదవ్, రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోరండ్ల శ్రీనివాస్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట తైబజార్ వేలం రికార్డు

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17:** రామన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట 77,000 గా గవర్నమెంట్ పాట నిర్వహించగా దానికి 15 మంది వేలంపాటలో పాల్గొన్నారు అత్యధికంగా లగ్గోని యాదగిరి ఒక లక్ష 68 వేలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉపసర్పంచ్ మోటి రమేష్ పంచాయతీ సెక్రెటరీ సైదిరెడ్డి వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు అనంతరం వేలంలో పాల్గొన్న వారికిదరామన్నపేట పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు

# 18న తార్నాకలో జరిగే ఉద్యమకారుల ఫోరం విస్తృతస్థాయి సదస్సును జయప్రదం చేయండి: జోగు అంజన్న

**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్ 17:** ఈనెల 18న తార్నాక చౌరస్తా నుండిమర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీతో బయలుదేరి ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ప్రతి ఒక్క ఉద్యమకారుడు కంకణబద్ధులై కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి పిలుపునిచ్చారు.గురువారం ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను సాధించేవరకు ప్రతి ఒక్కరు ఉద్యమ స్ఫూర్తితో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, ఎదురుగట్ల యాదగిరి, మల్ల వెంకటేశం, కొండూరు సత్తయ్య, బొడిగె సుదర్శన్, ఐటిపాముల పుష్ప, తదితరులు పాల్గొన్నారు..




# మూసినా సారయ్యని పరామర్శించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ నాయకులు మూసినా సారయ్య కి ఇటీవల ప్రమాదవషత్తు యాక్సీడెంట్ లో కాలుకిపాక్చర్ కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రిటర్డు కరెంట్ ఏ ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి, వనం యాకంతం, గంధం సుధాకర్, రావుల కొండల్ రెడ్డి, పలుసం నర్సయ్య, రేగుల కుమార్, పొట్లపెల్లి వీరాస్వామి చల్లా రాము రెడ్డిలు పాల్గొన్నారు.

# అక్క తమ్ముడు: ఒకే శ్వాసకి రెండు స్వరాలు



ఒకే ఇంటి గడపపై పుట్టిన రెండు వెలుగులు,
ఒకటి అక్కగా ఉదయిస్తే
మరొకటి తమ్ముడిగా సాయంత్రం నవ్వుతుంది
అమ్మ మాటల్లో మధురం ఉంటే,
అక్క చూపుల్లో మమత ఉంటుంది,
తమ్ముడు "అక్కా" అని పిలిచిన ప్రతిసారి
ఆ పదమే దేవుడి మంత్రంలా మారుతుంది
తన కళ్లలో కలలు ఉంటాయి
కానీ తమ్ముడి కోసం వాటిని దాచిపెడుతుంది,
తన నవ్వు అర్థమైపోయినా
తమ్ముడి నవ్వు పూర్తిగా ఉండాలని కోరుతుంది
వానలో తడిసినా పరవాలేదు అనుకునే అక్క,
తమ్ముడు తడవకుండా తన ఒడిని గొడుగుగా మార్చుతుంది,
తన నొప్పిని మాటల్లో పెట్టదు
కాని తమ్ముడి బాధను గుండెలో గాయం చేసుకుంటుంది
కాలం మారినా దూరాలు పెరిగినా
ఈ బంధం మాత్రం గీతలా కాదుగాథలా నిలుస్తుంది,
రక్తంలో రాసిన రహస్యంలా
ఎప్పటికీ చెరిగిపోని ప్రేమగా మారుతుంది
తమ్ముడికి అక్క అంటే
కేవలం బంధం కాదుబలం,
అక్కకు తమ్ముడు అంటే
జీవితమే తనకు ఇచ్చిన అమూల్యమైన వరం
ఈ అనుబంధం
పదాల్లో చెప్పలేని పరిమళం,
గుండెల్లోనే వినిపించే గీతం
అక్క తమ్ముడి ప్రేమ

– రచన: తాడూరి ఆశా, 7వ తరగతి

# మండల కేంద్రంలోని సమస్త రైతు సోదరులకు విజ్ఞప్తి

● నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రం లో ని మార్కెట్ యార్డ్ ని సందర్శించి, మక్కలు ఎండ బెట్టడానికి స్థలంలేనందున సమస్త రైతు సోదరులకు తెలియచేయు విషయం ఈనెల 23-04-2026వరకు నెక్కొండ మార్కెట్ యార్డ్ కీ మక్కలు తీసుకొని రావద్దు అని మనవి తిరిగి 24-04-26రోజు నుండి మళ్ళీ రైతు సోదరులు తమ మక్కలను యదావిధి గా మార్కెట్ కీ తీసుకొని రావాలి, అని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ, కానిస్టేబుల్ తిరుపతి, నెక్కొండ సోసైటీ సి ఈ ఓ జనార్ధన్, మార్కెట్ సిబ్బంది పెండ్యాల శ్రీనివాస్,పొట్లపెల్లి సురేష్,బాల్నే ప్రశాంత్ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత.. డా. మురళి నాయక్‌కు దక్కాలి మంత్రి పీఠం!

**అభివృద్ధికి చిరునామాగా మారిన మహబూబాబాద్ నియోజకవర్గం.**

**రైతు పక్షపాతిగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో పెరిగిన భరోసా.**

**మురళి నాయక్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీసీ మండల అధ్యక్షుడు మర్ద హరికృష్ణ డిమాండ్**

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17:** మహబూబాబాద్ నియోజకవర్గ రూపురేఖలను మార్చి, అభివృద్ధికి సరికొత్త అర్థాన్ని చెప్పిన శాసనసభ్యుడు లిడాక్టర్ మురళి నాయక్‌లి కు మంత్రి పదవి కట్టబెట్టాలని ఇనుగుర్తి బీసీ మండల అధ్యక్షుడు మర్ద హరికృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బలంగా డిమాండ్ చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, డా. మురళి నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, మెరుగైన తాగునీటి సౌకర్యం, ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆసుపత్రుల ఆధునీకీకరణ వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని వివరించారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే తత్వం ఆయనను నిఖార్సైన ప్రజా నాయకుడిగా నిలబెట్టిందని పేర్కొన్నారు.**రైతు బాంధవుడు:** రైతుల కష్టాలను గమనించి, పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నియోజకవర్గవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం మురళి నాయక్ చిత్తశుద్ధికి నిదర్శనమని హరికృష్ణ అన్నారు. దళారుల బెడద లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం ద్వారా వేలాది మంది రైతు కుటుంబాల్లో వెలుగులు నిండాయని గుర్తు చేశారు.**సామాజిక న్యాయం - అభివృద్ధి:** "రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తున్న డా. మురళి నాయక్ వంటి విద్యావంతుడు, నిబద్ధత గల నాయకుడికి మంత్రి పదవి ఇవ్వడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో అవసరం. ఈయనకు రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తే మహబూబాబాద్ జిల్లా మరింత ప్రగతి పథంలో దూసుకుపోతుంది."మర్ద హరికృష్ణ, బీసీ మండల అధ్యక్షుడు, ఇనుగుర్తి.డా. మురళి నాయక్ సమర్థతను గుర్తించి తక్షణమే మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయులు తాసిల్దార్‌కి పిఆర్‌టియు అధ్యక్షుడు పూర్ణచందర్ వినతి



**తొలి అక్షరం/నర్సింహుల పేట ఏప్రిల్ 17:** టి జి ఈ జె ఏ సి తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రంలో ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నర్సింహులపేట మండల తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు, టిపిటిఎఫ్, డిటిఎఫ్ ,యూటీఎఫ్, మొదలగు ఉపాధ్యాయ సంఘాల ప్రధాన భాద్యులు, సభ్యులు ఇతర ఉద్యోగులుపాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంను ఉద్దేశించి వివిధ సంఘాల ప్రధాన బాధ్యులు లిపి ఆర్ టి యు అధ్యక్షుడు పూర్ణ చేందర్ లి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని అన్నారు. పెండింగు బిల్లులు మరియు పెన్షనర్ల బకాయిలకు ప్రతి నెల ప్రభుత్వం ఇస్తున్న 700 కోట్ల రూపాయలు ఎటూ సరిపడడం లేదని 3 సంవత్సరాలుగా పేరుకుపోయిన బకాయిలు పూర్తి కావాలంటే ప్రభుత్వం తక్షణమే 13 వేల కోట్ల రూపాయలు ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించుటకు కేటాయింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2004 కి ముందు నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ బాబు, నాయబ్ తహసిల్దార్ ఆర్ ఐ అఖిల్, జి పి ఓ లు ఐలయ్య, రాధిక వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా, పెండింగ్లో డిమాండ్ల సాధన

**- తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ , పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో డిమాండ్ల సాధన లో భాగంగా లో తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్డీవో కె. రామకృష్ణ కి మధ్యాహ్న భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కేంద్రాలలో వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాల్లో జేఏసీ ప్రతినిధులు వినతిపత్రాలను అందించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యచరణకు,పూనుకున్నామన్నాము. గతంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన అనేక సమస్యలలో కొన్నింటిని పరిష్కరించినప్పటికీ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలి. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయడం తో పాటు హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ,తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. నెక్కొండ మండల జేఏసీ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, నాయబ్ తహసీల్దార్ రవి, సీనియర్ సహాయకులు శ్యామ్,ఏఆర్ ఐ సుధారాణి, జూనియర్ సహాయకులు రాజేష్, జిపివోలు అశోక్, కొమ్మాలు, మధు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రతి ప్రణాళికలో అభివృద్ధి పథంలో బంజరపల్లి

● బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా అభివృద్ధిలో దూసుకుపోతున్న బంజరు పల్లి గ్రామం ఎస్సీ కాలనీ 2 లో సిసి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ రమేష్ రాథోడ్. బంజరు పల్లి గ్రామంలో వరసగా రెండో రోజు ఎస్సీ కాలనీ 2 లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీ కాలనీలో మందవాడ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ బంజేరుపల్లి గ్రామంలో మూడు సిసి రోడ్లలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత-రాజు,ఉప్ప స్వామి, శ్రావణ్,మంద రాజు,ఎక్స్ ఆర్మీ శంకరయ్య, బాబు సతీష్ శంకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.ఇందుకు సహకరించిన నర్సంపేట అభివృద్ధి ప్రధాత దొంతి మాధవరెడ్డి కి రంజిత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బంజరపల్లి గ్రామం పరిధిలోని ధర్మ తండలో మంచి నీటి నూతన పైపులను ప్రారంభించిన సర్పంచ్ రమేష్ రాథోడ్ బంజరపల్లి గ్రామం ధర్మతండలో మంచినీటి పైపులైను పాడే వాటి రాకుండా దాదాపుగా 10 కుటుంబాలు నీళ్లు రాక చాలా ఇబ్బంది పడుతుండడంతో సర్పంచ్ వెంటనే స్పందించి కొత్త పైపులన్నీ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిరునాళ్లు, మాజీ సర్పంచ్ బూడ లింగం, గణేష్,రాంబాబు, రాజేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువ దళపతి భూపాల్ నాయక్ అన్నపై అచంచలమైన అభిమానం: ఆడపడుచు అరుదైన గౌరవం!

**బేకరీలో అన్న చిత్రపటాన్ని కొలువుదీర్చి.. సోదరప్రేమను చాటుకున్న యజమానురాలు**

**"మా అన్న.. మా గర్వకారణం" అంటూ పులకించిపోయిన అభిమాని**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 17:** అభిమానానికి హద్దులు లేవని, అది కేవలం నినాదాలకే పరిమితం కాదని నిరూపించింది మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఒక ఆడపడుచు. యువ దళపతి, ప్రముఖ ఎస్టీ నాయకులు లిభూపాల్ నాయక్‌లి అన్నపై ఉన్న అపారమైన గౌరవంతో ఆమె చేసిన పని ఇప్పుడు స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.**వివరాల్లోకి వెళ్తే..** నర్సింహులపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న లాస్య బేకరీ షాప్ యజమానురాలు, మన ఇంటి ఆడపడుచు, భూపాల్ నాయక్ అన్నను తన సొంత సోదరుడిలా, ఒక ఆరాధ్య నాయకుడిలా భావిస్తారు. ఈ క్రమంలోనే, తన వ్యాపార సముదాయంలో అందరికీ స్పష్టంగా కనిపించే విధంగా భూపాల్ నాయక్ అన్న చిత్రపటాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి తన భక్తిని, అభిమానాన్ని చాటుకున్నారు."మా అన్న.. మేము ఎంతగానో అభిమానించే నాయకుడు. ఆయన మాకు ఎప్పుడూ గర్వకారణం" అంటూ ఆమె ఆనందంతో మురిసిపోయారు.**చర్చనీయాంశంగా మారిన అభిమానం:** ఒక సామాన్య మహిళా వ్యాపారి, రాజకీయ నాయకుడి పట్ల ఈ స్థాయిలో అభిమానం చూపడం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి ఎదిగిన భూపాల్ నాయక్ అన్నకు ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణకు ఈ ఘటన ఒక నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. బేకరీకి వచ్చే ప్రతి ఒక్కరూ ఆ చిత్రపటాన్ని చూసి, ఆమె చూపిస్తున్న అరుదైన గౌరవాన్ని అభినందిస్తున్నారు.



# గురునాథపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా పుర్మ వెంకటేష్

**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్ 17:** ఉపాధ్యక్షులుగా దొడ్డి మహేష్ లను అంబేద్కర్ కమిటీ మాల సభ్యుల చర్చల అనంతరం ఏకగ్రీవంగా రెండు సంవత్సరాల కాల పరిమితిగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంలో మన అంబేద్కర్ కమిటీ అభివృద్ధికి కమిటీ సభ్యులు పలు అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చి అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మన కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు జై భీమ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన మాల సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ కమిటీ సభ్యుల సహకారంతో మన మాల కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడుతామని పేర్కొన్నారు.



# వరంగల్ కలెక్టరేట్‌లో ఉద్యోగుల నిరసన కార్యక్రమం

తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా చైర్మన్ గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన డిమాండ్స్ 51 % ఫిట్మెంట్ తో పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి,ఉద్యోగుల ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలుపరచాలి,పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారన్నారు. అలాగే మొదటి వారంలో సమస్యలు పరిష్కారం కాకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. జేఏసి కన్వీనర్ ఫణి కుమార్ మాట్లాడుతూడిమాండ్స్ సాధన కోసంఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ,పెన్షనర్లు,సిపిఎస్,ఉద్యోగులు ఐక్యతతో ఉండి మన సమస్యలను పరిష్కరించుకోవచ్చని వారన్నారు. ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఉద్యోగులకు అసంతృప్తి రాకుండా ఉండాలంటే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే జేఏసీ నాయకులను పిలిచే పరిష్కరించాలని వారన్నారు. పెన్షనర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి పెన్షనర్లను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి,టీఎన్జీవో కార్యదర్శి గాజే వేణుగోపాల్,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షు లు రవీందర్ రెడ్డి,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్,ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్,ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు మధు లిమియో,టాస్క్ ఫోర్స్ జిల్లా అధ్యక్షులు ఎం సాంబయ్య,టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్,డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు,పెన్షనర్ల సంఘ జిల్లా అధ్యక్షులు ధర్మరాజు,టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషన్,టి పి సి ఎ సోమన్న,ఆర్ ఈ ఏ భోగేశ్వర్,ఎంపీడీవో జిల్లా అధ్యక్షులు రవి,సిపిఎస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,పి ఆర్ టి యు టి జి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ బాలకృష్ణ,డాక్టర్ సాంబశివరావు,పార్థసారథి,డాక్టర్ మైదం రాజు,భాగ్యలక్ష్మి, టీఎన్జీవో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు,సహ అధ్యక్షులు హేమా నాయక్,సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,ఉపాధ్యక్షులు వంశీ,దుర్గారావు, రాజు,రమాదేవి,రజనీకాంత్,ఇంద్రసేనారెడ్డి,సహాయ కార్యదర్శులు రజిత,సునీత నాయర్,యూసఫ్,భరత్,సతీష్,సుభాష్,గణేష్,మధు,స ందీప్,పద్మ,మేఘన జిల్లా బాధ్యులు చిరంజీవి,నాగేశ్వరరావు,మానస,శ్వేత,అశోక్,అర్జున్,శ రత్ సంగెం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్,శ్యామ్ యూనిట్ బాధ్యులు రఘు,రంజిత్,శాలిని,కుమార్ మెడికల్ ఫోరం బాధ్యులు ప్రకాష్ రెడ్డి,మాధవి,లక్ష్మి,శ్యామల,సుజాత కోఆపరేటివ్ అధ్యక్షులు వినోద్,ఎడ్యుకేషన్ ఫోరం నాగరాజు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం రవికుమార్,జోసఫ్ పంచాయతీ సెక్రెటరీ ఫోరం యాకూబ్,సదానందం టీజీఓ బాధ్యులు డాక్టర్ రాజేష్,డాక్టర్ హరీష్ రెడ్డి పెన్షనర్ సంఘ బాధ్యులు,క్లాస్ ఫోర్త్ కార్యదర్శి భాను ప్రకాష్,ఎంజిఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ ఉద్యమకారుల సదస్సు జయప్రదం చేయండి



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17: రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ మాట్లాడుతూ హైదరాబాదు తార్నాకలోనీ మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లోజరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సదస్సు ను జయప్రదం చేయాలని కోరారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని కోరారు మీకు నిక్కాసైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల స్థలం ఉద్యమకారులకు పెన్షన్లు మరియు ప్రభుత్వ పథకాలలో 20% కేటాయించాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులవి గొంతెమ్మ కోరికలు కావని అన్నారు మరియుఉచిత హెల్త్, బస్సు కార్డులు ఇవ్వాలని జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే తరహా ఇక్కడ తెలంగాణ ఉద్యమకారులకు సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, గడ్డం యాదగిరి, పెండం రవి, శ్రీ రామోజీ నరసింహ చారి, కురుమ శంకరయ్య ఆల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సీబీఎస్ఈ 10వ తరగతిలో 90.2% సాధించిన విద్యార్థిని కొరమోని వైష్ణవికి అభినందనలు



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 17: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీఎస్కే కాలనీకి చెందిన విద్యార్థిని కొరమోని వైష్ణవి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి 90.2% మార్కులు సాధించింది. రాష్ట్ర సిలబస్ నుండి సిబిఎస్ఇ సిలబస్‌కు మారినప్పటికీ కృషి, పట్టుదలతో మంచి ఫలితాన్ని సాధించడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు వైష్ణవిని అభినందించి, మిఠాయి తినిపించి ఆమె విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. చదువుతో పాటు వైష్ణవి తన తండ్రి కోరమోని హరి భూషణ్ పటేల్, తల్లి భాగ్యాలక్ష్మితో కలిసి సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ, సామాజిక కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషిస్తోంది. వయసు తో సంబంధం లేకుండా ఇటీవల జరిగిన స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన తన తల్లి భాగ్యలక్ష్మికి అండగా నిలిచి, ఆమె కు ఎన్నికల సమయంలో సహకరించడం ద్వారా తన బాధ్యతను చాటుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని గట్టోజీ విజయ్, రామకృష్ణ, ఉమేష్ చంద్ర మరియు ఇతర నాయకులు వాట్సాప్ , మొబైల్ కాల్స్ ద్వారా వైష్ణవికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వైష్ణవి భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ అందరూ ఆశీర్వదించారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును 'భారత్-పాకిస్తాన్'

# విభజనతో పోల్చడం దేశద్రోహం

తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17:బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించినా రు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూపార్లమెంట్ లో చట్టం చేసి రాజ్యాంగబద్ధంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి పాల్పడటం లాంటిదని మహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు తేజస్వీ సూర్య పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య,



బీజేపీ అగ్రనాయకత్వం పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది దశాబ్దాల పోరాటం, ఎందరో అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిన అనివార్యత ఏర్పడింది. బీజేపీ అగ్రనాయకత్వం ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మీద పలు సందర్భాల్లో దాడి చేస్తున్నది. మిడిమిడి జ్ఞానంతో తేజస్వీ సూర్య తెలంగాణ ను అవహేళన చేస్తుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎన్నికైన 8 మంది బీజేపీ, ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు నోరెత్తకపోవడం దుర్మార్గం. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉపసర్పంచ్ మోటి రమేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి నాసర్ జిల్లా వెంకటేశం మొహమ్మద్ బషీర్ దౌల ఎండి అక్రమ్ మీర్జా అస్లాం బేగ్ గొలుసుల ప్రసాద్ గొరిగ శేఖర్ బండ లింగస్వామి ఎండి రిజ్వాన్ ఎండి జానీ సహదేవ తదితరులు పాల్గొన్నారు

## ఎండాకాలం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ అప్రమత్తతే

# ప్రాణరక్షణ 'గోల్డెన్ అవర్'పై ఎస్ఐ కరుణాకర్

**వడదెబ్బ ముప్పు పెరుగుతోంది..**

**వెంటనే అంబులెన్స్ సేవలు వినియోగించండి**

**గోల్డెన్ అవర్'లో స్పందిస్తే ప్రాణాలను కాపాడవచ్చు**

తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజల్లో అవగాహన పెంచేందుకు శు క్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి ఎస్ఐ గంగారపు కరుణాకర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారపు కరుణాకర్ మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న



నేపథ్యంలో వడదెబ్బ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. శరీరం నీరసంగా అనిపించినా, స్పృహ తప్పినా లేదా ప్రమాదాలు జరిగినా ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే అంబులెన్స్ సేవలను సంప్రదించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే 'గోల్డెన్ అవర్' సమయం అత్యంత కీలకమని, ఆ సమయంలో తీసుకునే సరైన చర్యలతో మృత్యువు అంచుల నుంచి కూడా ప్రాణాలను కాపాడవచ్చని ఆయన స్పష్టం చేశారు. "సమయం మించిపోయాక చేసే ఖరీదైన వైద్యం కంటేఁ సమయానికి అంబులెన్స్‌లో అందించే ప్రాథమిక చికిత్సే ప్రాణాలను నిలబెడుతుంది" అని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తటపటాయించకుండా ప్రభుత్వ అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి ప్రభాకర్, అంబులెన్స్ పైలెట్ ప్రశాంత్, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి: సిపిఎం డిమాండ్



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: హనుమకొండ మండల పరిధిలో పేదలు వేసుకున్న గుడిసెలకు తక్షణమే పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వో కు హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలకు పైగా ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి సంక్షేమ పథకాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలివేల్పుల గ్రామ శివారులోని పెగడపల్లి రింగురోడ్ వద్ద ఉన్న గుడిసెలకు పట్టాలు రాకపోవడంతో కరెంటు మీటర్లు రోడ్లు డ్రైనేజీ మరుగుదొడ్లు వాటర్ సౌకర్యం లేక అనేక ఇబ్బందుల మధ్య వారు అక్కడే జీవనం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పేదలు వేసుకున్న గుడిసెలకు 58 జీవో ప్రకారంగా పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ కార్యదర్శి గాదె రమేష్ ఏరియా కమిటీ సభ్యులు పెండ్యాల రవి తదితరులు పాల్గొన్నారు

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ భారీ ర్యాలీ...

తొలి అక్షరం/తిమ్మాపూర్,ఏప్రిల్17: తిమ్మాపూర్ ఉప మండలం లో ఈనెల 18న తలపెట్టిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శు క్రవారం రోజున అలుగునూరు నుండి కొత్తపల్లి వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టారు. సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తిమ్మాపూర్ ఉప మండలం పరిధిలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల హిందూ సమ్మేళనాన్ని 18వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. హిందువుల ఐక్యత కోసం తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఉప మండలం పరిధిలోని ఆయా గ్రామ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ అనంతపద్మనాభ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇట్టి హిందూ సమ్మేళన వేడుకల నిర్వాహన జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల సందేశాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన గొలుసుల సత్తయ్య యాదవ్ సర్పంచ్ కుంకుడు పాముల





తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17: రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి) సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, కమిటీ సభ్యులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రం పనితీరును సమీక్షించారు. ముఖ్య అంశాలు:ఆరోగ్య లక్ష్మి పథకం: గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు అందుతున్న పోషకాహార నాణ్యతను పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం: కేంద్రానికి వచ్చే చిన్నారుల బరువు, ఎదుగుదల వారికి అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ తీరును పర్యవేక్షించారు. పర్యవేక్షణ: అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం పోషకాహార లోపం లేకుండా చూడటంపై సభ్యులకు దిశానిర్దేశం చేశారు. పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ విజయ లలిత, ఆశా వర్కర్ వసంత, స్కూల్ టీచర్ ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అంగన్‌వాడీ రిజిస్టర్లను తనిఖీ చేసి, గర్భిణీలు తల్లులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# గౌడ జనాభానే తగ్గిస్తారా! ఖబర్దార్

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17:** "కోడి కూసిన కాడ కోటి మంది గౌడులు పుడతారనేది పరమేశ్వరుడు గౌడులకు పెట్టిన ఆశీర్వాదం" దాని ఫలితంగానే ఏ గ్రామం, ఏ మండలం ఏ జిల్లాకు, ఏ రాష్ట్రంలో చూసినా గౌడుల జనాభా అధికంగా కనపడుతుంది. కానీ కొన్ని అగ్రకులాలు గౌడ జనాభాను తగ్గించి గౌడ్ లు రాజకీయం వైపు రాకుండా అడ్డుకునే కుట్ర జరుగుతుంది. నిన్న రిలీజ్ చేసిన "అసమగ్ర సర్వే రిపోర్ట్ పూర్తిగా గౌడ వ్యతిరేకంగా ఉన్నదని అర్థమవుతుంది. "గౌడు బలపడితే గ్రామం బలపడుతుంది-బహుజన వర్గాల గొంతు పెరుగుతుంది కనుకనే ఆ గొంతు నొక్కే ప్రయత్నం జరిగింది. స్వాతంత్రానికి ముందు 300 ఏళ్ల క్రితమే దొరలు, జమీందారులు, మొగల్ వలస పాలకులకు వ్యతిరేకంగా బహుజన వర్గాలను కూడగట్టి ఇరవై ఒక్క కోటలు గట్టి, 30 సంవత్సరాలు పరిపాలన చేసిన బహుజన చక్రవర్తి మహారాజ్ పాపన్న గౌడ్ చరిత్రలని అగ్రకులాలు ఇంకా మరిచిపోలేదు ఆ భయం నేటికీ వారిని వెంటాడుతూనే ఉంది. స్వతంత్ర పోరాటం నుంచి రజాకారులపై సాయుధ పోరాటం, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలు, నేటి బీసీల అస్తిత్వ పోరాటంలో కూడా గౌడ కులం ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, ధన, మాన ప్రాణాలను కోల్పోయి పోరాటం చేసినటువంటి చరిత్ర కలిగినటువంటిది గౌడ కులం. గ్రామాలలో దొరలు, జమీందారులను తరిమి కొట్టి, కమ్యూనిస్టులతో కలిసి కీలకంగా పని చేసినటువంటి కులం గౌడ కులం. సహజంగానే నిత్యం కల్లు అమ్మకాల ద్వారా డబ్బు కళ్ళజూసినటువంటి కులం గౌడ కులం. లిగ్రామాల్లో బడికీ, గుడికి, విగ్రహాలు పెట్టినా, కమ్యూనిస్టు పోరాటాలు చేసినా, బహుజన, సామాజిక ఉద్యమాలకు గౌడుల ఆర్థిక సాయం లేకుండా ఒక కార్యక్రమం నిర్వహించడం అసంభవం. ప్రజా పోరాటాలలో కమ్యూనిస్టు పోరాటమైనా, నక్సల్స్ పోరాటమైనా, భూమికోసం, భుక్తి కోసం, శ్రామిక జన విముక్తి కోసం జరిగిన పోరాటంలో వేలాదిమంది అసువులు బాసిన వారిలో మెజార్టీ ప్రజలు గౌడ కుటుంబాల నుండి వచ్చిన వారే. అందుకే గౌడ కులం అంటే అగ్రకులాలకు మింగుడు పడదు. యదేచ్ఛగా పేద ప్రజలను దోపిడీ చేస్తున్న అగ్రకుల, భూస్వామ్య వర్గాలను వీరోచితంగా ఎదుర్కొన్న చైతన్యం కలిగినటువంటి గౌడ్ నాయకత్వాన్ని గ్రామాల్లో మనం పుట్టినప్పటి నుండి చూస్తూనే ఉన్నాం. తెలంగాణలో తొలిసారిగా ఉరి తీయబడ్డ గున్నాల కృష్ణ గౌడ్, 200 మంది రజాకార్లను ఊచకోత కోసి జాతీయ జెండాను నిలబెట్టి, అమరుడైన బత్తిని మొగులయ్య గౌడ్, సాయుధ పోరాట దళాలని నడిపించిన బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్, దేశిని చిన మల్లయ్య గౌడ్, నక్సల్బరి పోరాటాన్ని నడిపించి అమరులైన పులి అంజన్నగౌడ్, మాధవ్ గౌడ్, ఇంకా ఎంతోమంది గుర్తింపుకు నోచుకోని గౌడ అమరవీరుల త్యాగాలను విస్మరించడం దుర్మార్గంగౌడు ఎదిగితే పేద ప్రజల ఆత్మగౌరవం పెరుగుతుంది. అది పాపన్న మహారాజ్ కాలంలోనే నిరూపించబడింది. గౌడు నాశనమైతే బహుజనుల గొంతుక మూగబోతుంది కనుక గౌడుల ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని 70 ఏళ్లుగా అగ్రకులాలు చేయని కుట్ర లేదు. గౌడ ఆర్థిక మూలం కల్లు వృత్తి, కల్లు దుకాణాలు, తాటి, ఈత చెట్లు. వీటిని ధ్వంసం చేయడం, గౌడుల ఆర్థిక మూలాలను ధ్వంసం చేస్తే బహుజనుల పోరాటాలు నిలిచిపోతాయని కుట్రతో గత 70 ఏళ్లుగా కులవృత్తిని, కులాన్ని అణగదొక్కుతూనే ఉన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గౌడ కులాన్ని కాదనలేని, నిర్లక్ష్యం చేయలేని పరిస్థితి వల్ల చట్టసభల్లో నలుగురు గౌడులకు ప్రాధాన్యత లేని పదవులు ఇచ్చి.. 50 లక్షల మంది గౌడుల పొట్ట కొట్టుతున్నారు. ఎన్నికల అప్పుడు మేనిఫెస్టోలలో గౌడ సమస్యలను, ఆకర్షణీయమైన స్కీములను ప్రకటించి మోసం చేస్తున్నారు. గౌడ సంక్షేమాన్ని విస్మరించడం, గౌడులకు బడ్జెట్లో రూపాయి లేకుండా కుట్ర చేయడం, ప్రమాదాలకు గురైన గౌడులకు ఎక్స్గ్రేషియా రాకుండా అడ్డుకోవడం, గౌడ యువతకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో అవకాశాలు రాకుండా ఆది నుంచే గొంతు నులిమే ప్రయత్నం జరుగుతుంది. అదే కాకుండా రెడ్డి, వెలమ అగ్రకులాలు గౌడ కులాన్ని మిగతా బీసీ కులాలకు శత్రువుగా చూపించడానికి ఎన్నో కుట్రలు నిరంతరం చేస్తూనే ఉంటాయి. అగ్రకులాలు చేసిన ఈ కుట్రలకు నమ్మి మోసపోయి బహుజన, బీసీ కులాలు గౌడ్ లను వ్యతిరేకించడం, గౌడ నాయకత్వాన్ని ధ్వంసం చేయడానికి అగ్రకులాలతో చేతులు కలిపాయి. గౌడులు రాజ్యాధికారంలోకొస్తే అగ్రకులాల పీఠాలు కదులుతాయనే భయంతో గౌడ కులాన్ని టార్గెట్ చేసి, నాయకత్వాన్ని నాశనం చేసి, నేడు గౌడ జనాభాని మైనార్టీ కులంగా చూపించిన కుట్రల్ని ప్రతి గౌడ బిడ్డ ఖండించాల్సిందే. **రెడ్డి వర్సెస్ గౌడ్** ఊరుకు ఒక్కరు, ఇద్దరూ కూడా కనిపించని అగ్రకులాలకు చెందిన రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కోమట కులాలను అధిక జనాభా కలిగిన కులాలుగా చూపించి, ఏ ఊరుకు వెళ్లినా 50 శాతానికి పైగా కొన్ని గ్రామాలు మండలాలు జిల్లాలలో 70 నుంచి 80 శాతం వరకు ఉన్నటువంటి గౌడ లను ఈ రాష్ట్రంలో మైనార్టీ గౌడులుగా చూపించే కుట్రల్ని బహుజన కులాలు తెలుసుకోవాలి. గౌడ జనాభాని తగ్గించి చూపించడం ద్వారా రెడ్డిల ఆధిపత్యాన్ని గౌడులు ఎదుర్కోలేరు అని ఒక సంకేతాన్ని పంపించడం,బహుజనులు అధికారం వైపు రాకుండా అడ్డుకోవడం కనిపిస్తుంది రాజకీయంగా చైతన్యం లేని కొన్ని కులాలను అధిక జనాభా ఉన్నట్లుగా... రాజకీయంగా అధికారాన్ని అందుకోవడానికి దగ్గరగా ఉన్నటువంటి గౌడ కులాన్ని మైనార్టీ కులంగా చూపించి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి రెడ్డిల నాయకత్వమే దిక్కు అని, రెడ్డిల జనాభా అధికమని, రాష్ట్ర భూములలో అధిక శాతం రెడ్డిల చేతుల్లోనే ఉన్నాయని కనుక రెడ్డిలని మీరు ఏమీ చేయలేరని ఒక హెచ్చరికను సమగ్ర సర్వే నిరూపించింది. దీనివెనుక రెడ్డి ఐఏఎస్ లు, రెడ్డి రాజకీయ నాయకుల కుట్ర ఉంది **గౌడుల చాలెంజ్** మీకు దమ్ముంటే గ్రామాల రిపోర్టు, మండలాలవారిగా రిపోర్టును విడుదల చేసి చూపించండి. మీరు చేసిన కుట్రలు ఈ ప్రపంచానికి అర్థమవుతాయి. రాష్ట్ర జనాభా జిల్లా జనాభా అని చెబితే ఏ కులం జనాభా ఎంత ఉందో తెలుసుకోవడం అసాధ్యం కనుక అంతవరకే పత్రికల్లో రిలీజ్ చేశారు.

అధికారాన్ని అందుకోవడానికి దగ్గరగా ఉన్న గౌడ కులాన్ని స్పష్టంగా అణగదొక్కే ప్రయత్నం చేశారని మనకు అర్థమవుతుంది. ఇంత దారుణాన్ని గౌడ కులానికి చెందిన బీసీ మంత్రి, గౌడ కులానికి చెందిన పిసిసి అధ్యక్షులను కూర్చోబెట్టి మన చేతుల మీదుగానే జనాభా లెక్కల సర్వే రిలీజ్ చేయించడం మన గొంతుకు మనమే ఉరివేసినటువంటి కుట్రలు చేసిన రెడ్డి, అగ్రకుల అహంకారాలు మనకు కనపడుతున్నాయి. **గౌడ బహుజనులారా మేల్కోండి!** ఈరోజు గౌడ కులానికి జరిగిన నష్టమే రేపు యాదవ్, ముదిరాజు, పద్మశాలి, మున్నూరు కాపు లాంటి కులాలు అధికారాన్ని దక్కించుకునే ప్రయత్నం చేస్తే నేడు గౌడ కులం పై జరిగిన దాడి లాగా మీ కులాలపై కూడా జరగవచ్చు. గౌడ కులాన్ని మైనార్టీ కులంగా చూపించినట్లుగానే, రేపు మీ కులాలను ఇదేవిధంగా తక్కువ చేసి చూపించి అనగదొక్కి, అధికారానికి దూరం చేసే కుట్రలు జరగనున్నాయి. నేడు గౌడు లపై జరిగిన దాడి బహుజన కులాలపై జరిగిన దాడిగా భావించి దీనిపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

# దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

● డీలిమిటేషన్ పక్రియపై శశిథరూర్



**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. శుక్రవారం రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన పక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఒకేసారి 816 మంది సభ్యులకు సీట్లు పెంచడం ఆషామాషీ కాదన్నారు. దీంతో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

# రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

**ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని



ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు. మహిళా బిల్లుకు అభ్యంతరం లేదని, కేవలం డీలిమిటేషన్ విషయంలోనే ఇంత తొందరెందుకని ప్రశ్నించారు. కావాలంటే ఉన్న సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

# అమరావతి వివాదానికి అంతమెప్పుడు

సమైక్యాంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయి పుష్కరకాలం పూర్తి కావొస్తున్నది. తెలంగాణకు నాలుగు శతాబ్దాల కాలంగా రాజధానిగా ఉన్న హైదరాబాద్ యథావిధిగా కొనసాగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాజ ధాని రగడ రోజుకో మలుపు తిరుగుతున్నది. వారికిది కొత్తకాదు, ముందునుంచి ఉన్నదే. పార్లమెంటు ఆమోదంపొంది చట్టబద్ధమైన రాజ ధానిగా అమరావతి మున్ముందు కొనసాగుతుందా లేదంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే మూడు రాజధానులు లేదా మావిగన్ అంశం తెరపైకి తెస్తారా అనే ప్రశ్నలు ఏపీ ప్రజలను వేధిస్తున్నాయి. దేశంలో ఎన్నో రాష్ట్రాలు, రాజధానులు ఏర్పడ్డాయి. కానీ, ప్రభు త్వం మారినప్పుడల్లా రాజధాని మారడం ఒక్క ఏపీలోనే చూస్తున్నాం. ప్రభుత్వాధినేతలు ఎవరైనా ఈ రకమైన వివాదం వాంఛనీయం కాదు. ఆంధ్రులకు రాజధాని కష్టాలుపుట్టుకతోనే మొదలయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఆంధ్ర, కేరళ,. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి కేంద్రం థార్ కమిషన్‌ను నియమించింది. అప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ కష్టతరమైందని ఆ కమిషన్ భావించింది. నాటి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య థార్ కమిషన్ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. చివరికి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, కేంద్ర హోంమంత్రి వల్లభారు పటేల్, పట్టాభి ముగ్గురితో జెవిపి కమిటీ ఏర్పాటయింది. ప్రాథమిక అధ్యయనం అనంతరం జెవిపి కమిటీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది కానీ, మద్రాస్‌తో కూడిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అంగీకరించలేదు. అదే సమయంలో ఉమ్మడి మద్రాస్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆంధ్ర ప్రాంతంలో ఓడిపోయి బలహీన పడింది. రాజధాని అంశం తెరమరుగైంది. అనంతరం ఆంధ్ర రాష్ట్రం కోసం సర్వోదయనేత స్వామిసీతారాం నెల రోజులపాటు నిరాహార దీక్ష చేయగా ఆచార్య వినోబా భావే విరమింపచేశారు. కొంతకాలానికి పొట్టి




శ్రీరాములు మద్రాస్‌తో కూడిన ఆంధ్ర రాష్ట్రం కోసం గొంతెత్తినప్పుడు నెహ్రూ పట్టించుకోలేదు. ఉమ్మడి మద్రాస్ ముఖ్యమంత్రి రాజాజీ లెక్కచేయలేదు. ఆశయం నెరవేరకుం డానే పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్ష అనంతరం కీర్తిశేషులయ్యారు. ఆగ్రహించిన ఆంధ్రులు పెద్దఎత్తున ఉద్యమిం చారు. తుదకు నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు ప్రకటించారు. కానీ, మద్రాస్ నగరం దక్కలేదు. అది ప్రకాశం పంతులును నిరాశకు గురిచేసింది. కృషీకార్ లోక్‌పార్టీ అధినేత ఎన్‌జి రంగా, ప్రజాపార్టీ అధినేత ప్రకాశం పంతులు, కమ్యూనిస్టు నేతలు చండ్ర రాజేశ్వరరావు పుచ్చలపల్లి సుందరయ్య, అధికార కాంగ్రెస్ నేతలైన రాజాజీ, కామరాజ్, నీలం సంజీవరెడ్డి వంటి ఉద్దండులతో ఢకనెగలిగే స్థితిలో ఉన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు తిరుపతి రాజధానులుగా చర్చకొచ్చినా నాయకుల్లో ఏ ఒక్క నగరం విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. చివరికిమధ్యే మార్గంగా కర్నూలుకు అందరూ సరేనన్నారు. రాయలసీమలో రాజధాని ఉండాలన్న శ్రీబాగ్ ఒప్పందం కూడా అందుకు తోడైయింది. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం (నేటి ఆంధ్రప్రదేశ్) ఏర్పడింది. అయితే రాయలసీమ కోస్తా ఉత్తరాంధ్ర వైరుధ్యాలు యధావిధిగా కొనసాగుతూ వచ్చాయి. 1956లో హైదరాబాదు రాజధానిగా తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాక ఆ వివాదాలు తగ్గుముఖం పట్టాయి. నాడు కమ్యూనిస్టులకు పట్టుందన్న కోపంతో విజయవాడ రాజధానికి ఇతర పార్టీలు అంగీకరించలేదు. కానీ వాస్తవానికి గన్నవరం విమానాశ్రయం, కలకత్తా, మద్రాస్, హైదరాబాద్ కలిపే అతిపెద్దరైల్వే జంక్షన్ రహదారులు సమీపంలో బందరు ఓడరేవు, కృష్ణానది, వ్యాపారాలు, సినిమా నిర్మాణాలు, శతాబ్దాల చారిత్రక సాంస్కృతిక వైభవం అన్నీ ఉన్న విజయవాడ అప్పుడే ఏకాభిప్రాయంతో 1953లోనే రాజధాని అయ్యుంటే ఆంధ్రులకు ఈ దుస్థితి ఉండేది కాదు.

# మరింత పెరిగిన బంగారం ధర



**హైదరాబాద్,ఏప్రిల్17:** భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900ల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,670గా ఉంది. ముంబైలో రూ.1,55,580 వద్ద, న్యూఢిల్లీలో రూ.1,55,730 వద్ద కదలాడుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర చెన్నైలో రూ.1,43,610గా, ముంబైలో రూ.1,42,610గా, న్యూఢిల్లీలో రూ.1,42,760గా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వెండి ధరలు రూ.2.69 లక్షల నుంచి రూ.2.74 లక్షల వరకూ ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,787 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 78 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు

**క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్**

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు.2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.




## సంక్రాంతికి వస్తున్నాం..
# నాకెంతో ప్రత్యేకం

విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.

# టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80-90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితెరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి




గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్కృతి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వాలళ్లైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకా నాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ ప్లలెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.

# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా



ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# అల్లు అర్జున్ రాకాలో షారూఖ్ ఖాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కలయికలో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అట్లీ ఇప్పటికే షారుఖ్‌తో 'జవాన్' వంటి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అదే చొరవతో 'రాకా'లో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం షారుఖ్‌ను అడిగారని, అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. అల్లు అర్జున్ స్టైలిష్ యాక్షన్, అట్లీ టేకింగ్, దానికి తోడు షారుఖ్ ఖాన్ చరిష్మా తోడైతే ఈ చిత్రం గ్లోబల్ లెవల్‌లో రికార్డులు సృష్టించడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

